@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || మంగళవారం 3, డిసెంబర్ 2024 || పేజీలు: 04



## మావోయిస్టుల మృతదేహాలను

# భద్రపరచండి

- పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2: ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మిగతా 2లో..

## తెలంగాణ సమాజమే

# నా కుటుంబం

- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్‌లో 10లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని మిగతా 2లో..



## కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సీఎం రేవంత్

2

# ఘోర ప్రమాదం

- చేవెళ్లలో అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లిన లారీ
- ముగ్గురు చిరు వ్యాపారులు దుర్మరణం

వికారాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2: రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజి వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. లారీ బీభత్సంతో ఈ ప్రాంతం భీతావహంగా మారింది. హైదరాబాద్ –బీజాపూర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న ఈ లారీ ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది. ఈ ఘటనతో హైదరాబాద్– బీజాపూర్ రహదారిపై భీతావహ వాతావరణం నెలకొంది. లారీ సృష్టించిన బీభత్సంలో మృతులను రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్) మిగతా 2లో..





2

## కేసీఆర్ మొక్క కాదు.. వేగుచుక్క



# ఛలో ఢిల్లీకి కదం తొక్కిన రైతులు

- నోయిడా వద్ద అడ్డుకున్న పోలీసులు
- ఢిల్లీ-నోయిడా రహదారిపై నిలిచిన రాకపోకలు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2: పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతులు నేడు 'ఛలో ఢిల్లీ' కార్యాచరణకు కదం తొక్కారు. అయితే, నోయిడాలోని దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద పంజాబ్ రైతులను పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాది రైతులు ముందుకు రాకుండా పోలీసులు నిలువరించారు. అయినప్పటికీ బారికేడ్లు తొలగించి ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతుల ఛలో ఢిల్లీ నేపథ్యంలో మూడంచెల భద్రత చర్యలు అమలు చేసిన పోలీసులు.. రైతులు ముందుకు సాగకుండా ఆపేశారు. పోలీసులు భారీగా వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ షెల్స్ సిద్ధంగా ఉంచారు. అదనపు బలగాలను మోహరించి, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు.

## రాజ్యాంగంపై చర్చకు సిద్ధం

- ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం
- నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు

2





## మహిళా కానిస్టేబుల్

# దారుణ హత్య

- కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన
- నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన మిగతా 2లో..

# తెలంగాణ సమాజమే నా కుటుంబం

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంత మంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని వివరించారు.



## కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్

**సిద్దిపేట, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2:** సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుకొచ్చినట్లు సమాచారం.

## కేసీఆర్ మొక్క కాదు..
# వేగుచుక్క

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి%ా% ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.



## గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై విద్యా కమిషన్ చైర్మన్‌కి వినతి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2:**

గురుకుల ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి గారికి టీఎస్ యుటిఎఫ్ ఎం జె పి వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివింగ్స్టన్ ప్రాతినిత్యం చేయడం జరిగింది ముఖ్యంగా

1. గురుకులాలకు ప్రత్యేక వార్డెన్ పోస్ట్ ఇవ్వాలని
2. గురుకులాల టైం టేబుల్ మార్చాలని
3. గురుకుల ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా ఇవ్వాలని
4. స్కూల్ లైబ్రేరియన్స్ కి కాలేజీ లైబ్రేరియన్ ప్రమోషన్ ఇవ్వాలని
5. ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, స్టాఫ్ నర్స్ కి ప్రమోషన్ ఛానల్ ఇవ్వాలని
6. హాలిడేస్ లో వర్క్ చేస్తున్న ఉపాధ్యాయులకు వీక్ ఆఫ్ ఇవ్వాలని
7. 010 పద్ధతి ద్వారా సాలరీ స్ ఇవ్వాలన
8. గురుకులాలలోలలో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయులకు 12 నెలల జీతం ఇవ్వాలని ముఖ్యంగా గురుకులాలు విజయవంతంగా నడవాలి అని అంటే కచ్చితంగా వార్డెన్ పోస్ట్ నియమించి ఉపాధ్యాయుల బోధనేతర పనులనుంచి విముక్తి చేస్తే బాగుంటుందని ఇవ్వడం జరిగింది దానికి చైర్మన్ గారు సానుకూలంగా స్పందించారు.

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

(మొదటి పేజీ తరువాయి..)

మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్‌హెచ్‌ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్లెస్? నోట్‌లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్ లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్ బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్‌కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరు నాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు. వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# రాజ్యాంగంపై చర్చకు సిద్ధం

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2:**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాల ఓపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్ సభలో, 16, 17వ తేదీల్లో రాజ్యసభలో చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపూర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని... రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా... పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడించారు. లోక్ సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో... రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్టు కిరణ్ రిజిజు వివరించారు. రాజ్యాంగంపై మొదట లోక్ సభలో చర్చించాలన్న నిర్ణయానికి అందరూ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే నోటీసు ఇవ్వడం ద్వారా మాట్లాడొచ్చని, అంతే తప్ప సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం మంచిది కాదని స్పీకర్ చెప్పారని వెల్లడించారు. స్పీకర్ ప్రతిపాదనకు అందరూ సమ్మతించారని తెలిపారు.




# విపత్కర పరిస్థితుల్లో సంజీవని ఎన్ఏఐఆర్

**ఖమ్మంరూరల్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2:** కళాశాల ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఏఐఆర్ సందర్శించి వచ్చిన సందర్భంగా సమీక్ష కార్యక్రమంలో విద్యార్థులు తమ యాత్రా విశేషాలను పంచుకున్నారు. విజ్ఞాన యాత్రల వలన విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనల వైపు తమ గమ్యాన్ని నిర్దేశించుకునే అవకాశం ఉంటుందని కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఏ సబ్జక్ట్ అయినా విశ్లేషణాత్మకంగా తగిన పరిశో ధనాంశాలతో తెలుసుకుంటే చాలా సులువుగా అర్థమవుతుందని పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచ గమనం వల్ల ప్రకృతి నుండే వచ్చే అనూహ్య సవాళ్ళను ఎదుర్కొనేందుకు అమెచ్యూర్ రేడియో చేస్తున్న సేవలు, కమ్యునికేషన్ వ్యవస్థ దేశానికి వరమని కళాశాల అడ్మిన్ డైరక్టర్ అట్లూరి.వెంకటరమణ విద్యార్థులకు వివరించా రు. రియల్ టైమ్ ఇండస్ట్రీకి ఎక్స్‌పోజర్‌లో ప్రోగ్రాం భాగంగా హైదరాబాద్ లో గల నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అమెచ్యూర్ రేడియో స్టేషన్ ను అధ్యాపకులు యన్.జయమ్మ,యం.ప్రవీణ్ నేతృత్వంలో సందర్శించటం జరిగింది. దీనిలో భాగంగా

- చాలా తక్కువ శక్తితో కమ్యూనికేట్ వీహెచ్ఎఫ్, యుహెచ్ఎఫ్ పౌన: పున్య ప్రసారాలు
- వరదలు, కొండచరియలు విరిగిపడటం, సునామీలు, భూకంపాలు, తుఫానులు, ప్రమాదాలు (రైల్ / రోడ్ / ఎయిర్) లాంటి విపత్కర సమయంలో అత్యవసర కమ్యూనికేషన్ సేవలను అందించడానికి
- ఫాక్స్ హంట్ – దాచిన ట్రాన్స్‌మిటర్‌లను కనుగొనే గేమ్.
- సందేశాలను మార్పిడి చేయడానికి, ఇమెయిల్‌లను పంపడానికి లేదా ఇంటర్నెట్‌కి కనెక్ట్ .తక్కువ ఖర్చుతో ప్రపంచవ్యాప్తంగా సమాచారం పంపించడం
- స్వంత ట్రాన్స్‌మిటర్‌లు, రిసీవర్‌లు, యాంటెనాలు మొదలైనవాటిని తయారు చేసుకోవడం
- రేడియో అమెచ్యూర్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లాంటి విభిన్న విషయాల పై అమెచ్యూర్ రేడియో శాస్త్రవేత్తలు అవగాహన మరియు ఆచరణాత్మక విషయాలు విద్యార్దులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఇ.సి.ఇ విభాగాధిపతి డి.రమేష్,అధ్యాపకులు రామకృష్ణ,నాగరాజు,శేఖర్ బాబు,సంధ్యారాణి ఇ.సి.ఇ విభాగం విద్యార్థినులు పాల్గొన్నారు.



# మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి..)

జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్?లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.' అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.



# సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

- తెలంగాణ పల్లె తనం ఉట్టిపడేలా రూపకల్పన
- హైదరాబాద్ నగర శివార్లలలో సిద్ధమౌతోన్న విగ్రహం
- అత్యంత గోప్యంగా డిజైన్ తయారు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2:**

తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపోందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఏన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.

# జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

**– మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 2:**

జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

# ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు పంపిణీ





## కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం

## బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులు అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 02:**

బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి ప్రభుత్వ పాఠశాలకు 8 కంప్యూటర్లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పెట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైరస్ ల్యాబ్స్ సంస్థ సహకారంతో, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను, స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కృష్ణ పాడిశెట్టి లతో కలిసి, కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులకు కంప్యూటర్లు అందిస్తున్నట్లు తెలిపారు. 2024బి25 లో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 10/10 గ్రేడ్ పాయింట్లతో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధిస్తే ఒక్కో విద్యార్థిని లక్ష రూపాయల చొప్పున ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలన్న ముఖ్య లక్ష్యంతో ముందుకు వస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల స్థితిగతులను మెరుగుపరిచి వారికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి, మేనేజర్ జిడ్డు సూర్య, పొలిటికల్ అడ్వైజర్ వంశీ, సిరస్ ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ బగారు, గ్లోబల్ హెడ్ ప్రేమ్ కుమార్, హరిచంద్ర, హెచ్.ఎం మల్లయ్య, ఉపాధ్యాయులు, స్థానిక రాజకీయ నాయకులు నరేందర్ గౌడ్, కర్రీ జంగయ్య, మాక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్ భాయ్, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కార్పొరేటర్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 02:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు బుర్రి యాదగిరి నూతన గృహప్రవేశానికి, వారి ఆహ్వాన మేరకు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్,హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... పార్టీ కోసం నిరంతరం పనిచేసే బుర్రి యాదగిరి నూతన గృహప్రవేశం సందర్భంగా, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ బాయ్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, స్థానిక నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న హెూటల్ మారుతి కి 5లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 2**



లింగాల పట్టణ కేంద్రంలోని పసుపుల హెూటల్ మారుతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని, వారి ఆరోగ్య చికిత్సల కోసం వారి మాతృమూర్తి రుక్కునమ్మ కి 5లక్షల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ప్రజాసేవ అంకితభావంతో పనిచేస్తూ, నల్లమల్ల ప్రాంతంలో వైద్య వృత్తికి వన్నె తెస్తూ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వివిధ ధ్యాస చికిత్సలను చేసి నిరుపేదలకు పేదలకు అండగా నిలుస్తున్న, సేవ సహెూదయపరుడు అందరికీ ఆదర్శప్రాయుడు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కులు వంశీకృష్ణకు హెూటల్ మారుతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగేసిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## శాంతి నిలయంలో ఘనంగా మేడ సంగీత జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:**

మండల కేంద్రంలో స్థానిక శాంతి నిలయం నందు మోటమర్రి గ్రామానికి చెందిన వాస్తవ్యులు మేడా రామారావు, కృష్ణవేణి, ల ప్రధమ కుమార్తె మేడ సంగీత జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలోని అనాధ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించి కేక్ కట్ చేసి. పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడ వారి కుటుంబ సభ్యులు రామారావు కృష్ణవేణి మాట్లాడుతూ. జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ. తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న ధివ్యంగులకు చేయుత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మెడ సత్యనారాయణ, మేడం మల్లేశ్వరి, మేడ సునీత మాజీ సర్పంచ్ కేతినేని ఇందు, కేతినేని హైమావతి, తాళ్లూరి సాయి, చింతల గోవిందరావు,

# శ్రీ గోదావరి అంజిరెడ్డి పత్రిక సమావేశం



**ఫోకస్ న్యూస్, సంగారెడ్డి డిసెంబర్ 02:**

బీజేపీ సంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీ గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అదెల్లి రవీందర్ గారు ఎడ్ల రమేష్ రాష్ట్ర నాయకులు శ్రీ రాజేశ్వర్ రావుదేశ్ పాండే గారు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీ అనంతరావు కులకర్ణి గారు, మాణిక్ రావు గారు, రాజశేఖర్ రెడ్డి గారు జిల్లా అధికార ప్రతినిధి రాజు గౌడ్ గారు, బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ పోచారం రాములు గారు, నర్సింగ్ రావు గారు,పఠాన్ చేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా గారు, కార్యాలయ కార్యదర్శి విజయ్ కుమార్ గారు జిల్లా కార్యదర్శి ఎల్లన, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మినా గౌడ్ గారు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి గారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6గ్యారంటీ పేరుతో ప్రజలను మోసం చేసిందని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కేవలం అధికార మార్పిడి మాత్రమే జరిగింది కానీ పరిపాలన కాదు అని అన్నారు, %ఖజ=% మరియు రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ సంపదను దోచుకోవడంలో పోటీ పడుతున్నారు అని అన్నారు, అప్పుడు కాళేశ్వరం పేరుతో %ఖజ=% కుటుంభం దొచ్చుకుంటే ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంభం మూసి పేరుతో దోచుకుంటుంది అని అన్నారు, రైతురుణ మాఫీ పేరుతో రైతులను 50శాతం కూడా రుణం మాఫీ చెయ్యకుండా రైతులను మోసం చేసినందుకా? ఈ రోజు మీరు రైతు పండగ పేరుతో సంబరులు చేస్తున్నారు అని ప్రశ్నించారు. రైతు బందు



ఇవ్వకుండా నట్టేట ముంచిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది, మహిళలకు 2500 మహాలక్ష్మి పతకం ద్వారా ఇస్తాం అని చెప్పి ఇప్పటివరకు తెలంగాణలో ఎంత మందికి ఇచ్చారని తెలంగాణలో ఎంత మంది రైతులకు ఇచ్చారో సంబరాలు చేసే నాయకులు గ్రామాల్లో మహిళలకు సమాధానం చెప్పాలని అన్నారు. విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీ లు ఇస్తాం అని చెప్పి కనీసం నాణ్యమైన భోజనం కూడా ఏర్పాటు చెయ్యలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు. ఒక్క సంవత్సర కాలంలో సాధించిందని సంబరాలు చేస్తున్నరాన్నారు. అదే కాకుండా సంగారెడ్డి జిల్లాలో వివిధ అసెంబ్లీ లలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయో కూడా జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజలకు సమాధానం చెప్పి సంబరాలు చేయాలన్నారు.

## ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చుకుల్లా రాజేశ్వర్ రెడ్డి

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 2**



శ్రీశైలం ఉత్తర దూరంగా వెలసిన ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం చిత్రంలో శ్రీ ఉమామహేశ్వర మల్లికార్జున స్వామికీ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చుకుల్లా రాజేశ్వర్ రెడ్డి దంపతుల వివాహ ఉత్సాహం సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు శ్రీ ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ బిరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు డైరెక్టర్ పవన్ ఆలయ అర్చకులు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చుకుల్లా రాజేశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు జరిగినది. ఎమ్మెల్యే కుచ్చుకుల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉమామహేశ్వర దేవస్థాన అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని చెప్పడం జరిగినది. అదేవిధంగా ఉమామహేశ్వర దేవస్థానం దగ్గర ఉన్న వృద్ధులకు దేవస్థాన సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లోక్యానాయక్, మాజీ సర్పంచ్ వచ్చునాయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని విద్యార్థులు అదుర్స్

### సీనియర్స్ జూనియర్స్ రెండు విభాగాలలో మొదటి బహుమతులు

### విద్యార్థులను అభినందించిన కళాశాల యజమాన్యం

### జాతీయస్థాయిలో రాణించేందుకు విద్యార్థులకు పాఠశాల కృషి చేస్తాం: సురేందర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 02:**



కంటోన్మెంట్ నియోజకవర్గ న్యూ బోయిన్ పల్లి ఓల్డ్ ఎయిర్పోర్ట్ రోడ్డులో గల తిరుమల తిరుపతి దేవస్థానముంలచే నిర్వహించబడుచున్న శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల మరియు పాఠశాల విద్యార్థులు, తెలంగాణ స్టేట్ లెవెల్ 3వ టెన్నిస్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలలో సీనియర్స్ మరియు జూనియర్స్ రెండు విభాగలలో ఫస్ట్ ప్రైజ్ (విన్నర్స్) సాధించిన విద్యార్థులను, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సురేందర్, పాఠశాల హెడ్మాస్టర్ జి. కిషన్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి స్టేట్ లెవెల్ లో ఉత్తమ ప్రదర్శన కనబరచి కాలేజీ పాఠశాలకు, రెండు విభాగలలో గోల్డ్ మెడల్స్ సాధించటం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. వారు రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి నలుగురిని ఎంపిక అయ్యారని చెప్పారు. గేమ్స్ లో పాల్గొన్న 10 నంది విద్యార్థులను పోటీలలో పాల్గొని బహుమతులు తెచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సురేందర్ పాఠశాల హెడ్మాస్టర్ జి. కిషన్ లు వారికి ఘనంగా అభినందించారు. నేషనల్ స్థాయిలో ఆడుటకు తగిన ప్రోత్సాహాన్ని సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప 18వ మహా పడిపూజ



## హాజరైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు, కార్పొరేటర్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 02:**

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని రామ్ రెడ్డి కాలనీలో గురుస్వామి ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధనుంజయ రెడ్డి కుమారుడు అరుణ్ రెడ్డి, 18వ మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు సి.హెచ్ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ... అయ్యప్ప స్వామికి గణపతి పూజ, లక్ష్మీ పూజ, నారాయణ పూజ, శివుడి పూజ లతో అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేపట్టి స్వామివారిని ఊరేగింపు చేసి, అష్టోత్తర




శతనామావళి, తదితర పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించామని తెలిపారు. సినీ హీరో రామ్ చరణ్ అయ్యప్ప మాలలో ఉండి, దర్గాను దర్శించుకోవడంలో ఎలాంటి సందేహం లేదు అని అన్నారు. సమాజంలో అన్ని మతాలను గౌరవించేది మాన దేశనికే చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్థానిక భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇంకుడు గుంతక భూమి పూజ

**అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 2**

లింగాల మండలం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ కస్తూరిబా గాంధీ ఉన్నటువంటి సమస్యల ప్రత్యేక దృష్టి సాధించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాఠశాలలో ఉన్నటువంటి వృధా నీళ్లను ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ఇంకుడు కుంత ఏర్పాటు చేయాలని ఆలోచనతో వారి ప్రత్యేక నిధులతో ఇంకుడు గుంతను మంజూరు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఇప్పుడు గీత నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు సిబ్బంది ఘనంగా స్వాగతం పలకడం జరిగినది. అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విద్యార్థులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను తెలుసుకొని వెంటనే ఉన్నత అధికారులతో వారి చాలా వారితో మాట్లాడి వారి సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై ప్రత్యేక వారికి నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో డైట్ చార్జీలను కూడా పెంచడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు కూడా వారి లక్ష్యం ఎంచుకొని భక్తిశ్రద్ధలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, లింగాల మండలం ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీ ఓ చంద్రశేఖర్, మండల అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్లు, విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాన్న చిన్నప్పుడు అలా అనేవారు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఇంట్లో విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. సమంత తండ్రి జోసెఫ్ ప్రభు శుక్రవారం కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సామ్ తన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. "మనం మళ్లీ కలిసే వరకు నాన్న". అంటూ హార్ట్ బ్రేకింగ్ ఎమోజీని జత చేశారు. ఇక జోసెఫ్ ప్రభు చనిపోవడానికి గల కారణం అనారోగ్య సమస్యలు అని తెలుస్తుంది. సామ్ తండ్రి చనిపోయిన వార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం ప్రకటించారు. కాగా తండ్రి గురించి సమంత ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. “మా నాన్న కూడా చాలామంది ఇండియన్ పేరెంట్లాంటి వారే. ఆయన నాతో ‘నువ్వు అంత తెలివైన దానివేం కాదు. అందుకే నువ్వు కూడా ఫస్ట్ ర్యాంక్ సాధించగలవు’ అనేవారు. నా జీవితంపై నాన్న మాటల ప్రభావం చాలా ఉంది” అని ఆ ఇంటర్వ్యూలో సామ్ చెప్పుకొచ్చారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలోకి ‘ఏ మాయ చేసావే’ అనే సినిమా ద్వారా అడుగు పెట్టింది సమంత. మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని సొంతం చేసుకొని, మంచి పాపులారిటీ అందుకుంది. ఇక తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి ప్రేక్షకులను మెప్పించింది. తన మొదటి సినిమా లో హీరోగా నటించిన నాగచైతన్యతో ప్రేమలో పడింది. దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమాయణం కొనసాగించిన ఈ జంట, 2017లో పెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం ఎంతో సంతోషంగా, క్యూట్ జోడిగా గుర్తింపు తెచ్చుకున్న వీరు ‘మజిలీ’ సినిమా చేసి జంటగా విజయాన్ని తమ ఖాతాలో వేసుకున్నారు. సమంత బాలీవుడ్ లో ‘ఫ్యామిలీ మెన్ 2’ వెబ్ సిరీస్ చేసిన తర్వాత అనూహ్యంగా ఇద్దరూ 2021 అక్టోబర్ 2న విడాకులు ప్రకటించి ఆశ్చర్యపరిచారు. దీంతో ఈ వెబ్ సిరీస్ లో భిన్నంగా నటించడం వల్లే సమంతకు నాగచైతన్య విడాకులు ఇచ్చారు అంటూ ఎన్నో రూమర్స్ వినిపించాయి.






## శ్రీవల్లి 2.0గా రష్మిక మందన్న మెథడ్ డ్రెస్సింగ్‌తో బేసిక్స్‌కి రీటర్న్!

రష్మిక మందన్న: సరళత, ఫ్యాషన్, మరియు ‘మెథడ్ డ్రెస్సింగ్’లో మేటి సాధారణంగా, ఫ్యాషన్ ప్రపంచంలో ప్రత్యేకత సాధించడానికి అతిశయంగా వినూత్న ప్రయోగాలు చేయాలని అనుకోవడం సహజమే. అయితే, కొన్నిసార్లు మనల్ని ప్రత్యేకంగా నిలబెట్టేది అత్యంత సాధారణ దృక్కోణమే. రష్మిక మందన్న తన వ్యక్తిత్వంతో మరియు ప్రత్యేక ఫ్యాషన్ ఎంపికలతో ఈ మాటను నిజం చేస్తోంది. నేటి ప్రపంచంలో ఫ్యాషన్ కొంతవరకు “ర్యాట్ రేస్” లాగా మారింది. సినీ ప్రముఖులు ఎల్లప్పుడూ రెడ్ కార్పెట్‌లను ఆకర్షించే గ్లామర్ చాయలతో కనిపించాలని భావిస్తూ, తమదైన ప్రత్యేకతను చాటుకోవడానికి ప్రతి అవకాశం ఉపయోగించుకుంటారు. కానీ ఈ రేసులో రష్మిక మందన్న తన పాత్రల ద్వారా సాధారణమైనదాన్ని పట్టుకోవడం మరియు అనుభూతులను వ్యక్తపరచడం ద్వారా తనదైన ప్రత్యేకమైన గుర్తింపును పొందుతోంది. పుష్ప 2 విడుదలకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, రష్మిక దేశం నలుమూలల పర్యటిస్తూ అభిమానులను కలుస్తూ, ప్రమోషన్లలో పాల్గొంటోంది. ఆమె పాత్ర శ్రీవల్లి సాంప్రదాయ పల్లెటూరి వాతావరణానికి ఎంత అనుగుణంగా ఉందో, ఆమె పాత్రకు సంబంధించి మెథడ్ డ్రెస్సింగ్ పద్ధతిని కూడా అనుసరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మెథడ్ డ్రెస్సింగ్ అనేది ఫ్యాషన్ ట్రెండ్, ఇది ప్రధానంగా ఒక నటుడు పోషించే పాత్ర లేదా కొంత స్పష్టమైన థీమ్‌ను ప్రతిబింబించేలా, ఆ పాత్రతో సారూప్యత కలిగిన దుస్తులు ధరించడం. ప్రముఖ హాలీవుడ్ నటి బ్లేక్ లైవ్లీకి సంబంధించిన ఉదాహరణగా, ఆమె “ఇట్ ఎండ్స్ విత్ అస్” ప్రచారం సమయంలో ఆమె పాత్రకు అనుగుణంగా గులాబీల ప్రాతినిధ్యంతో కనిపించడం అందరికీ గుర్తుండే అంశం.మెథడ్ డ్రెస్సింగ్: వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ఫ్యాషన్ ట్రెండ్ మెథడ్ డ్రెస్సింగ్ అనేది ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన ట్రెండ్, ఇందులో ఒక వ్యక్తి ధరించే దుస్తులు వారి వ్యక్తిత్వం, వృత్తి లేదా ప్రస్తుత పరిస్థితిని ప్రతిబింబి స్తాయి. ముఖ్యంగా, నటీనటులు వారు నటిస్తున్న పాత్ర లేదా ఒక స్పష్టమైన థీమ్‌కు అనుగుణంగా దుస్తులు ధరించడం ద్వారా వారి ఫ్యాషన్‌కి కొత్తమాత్రం తెస్తారు. ప్రముఖ హాలీవుడ్ నటి బ్లేక్ లైవ్లీ ఈ ట్రెండ్‌ను అనుసరిం చిన వ్యక్తిగానే గుర్తింపు పొందారు. “ఇట్ ఎండ్స్ విత్ అస్” అనే సినిమా ప్రచార సమయంలో ఆమె పాత్రకు అనుగుణంగా గులాబీల ప్రాతినిధ్యాన్ని దుస్తుల రూపంలో ప్రదర్శించడం అందరికీ గుర్తుండే విషయం. గులాబీలు ఆమె పాత్రను మాత్రమే కాకుండా, ఆ చిత్రంలోని భావనలను కూడా ప్రతిఫలించాయి.



## డ్రాగన్‌గా ఎన్టీఆర్..!

దేవర తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఎన్టీఆర్..ప్రస్తుతం హిందీలో ‘వార్-2’ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హృతిక్‌రోషన్ మరో హీరోగా నటిస్తున్న ఈ మల్టీస్టారర్‌పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా సెట్స్ పై ఉండగానే ప్రశాంత్‌నీల్ డైరెక్షన్లో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ప్రశాంత్‌నీల్ అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని ఫిలిం నగర్ వర్గాలు చెబుతున్నారు.

ప్రస్తుతం అందుతున్న సమాచారం మేరకు ఈ సినిమా టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా వెల్లడించనున్నారని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమాకు ‘డ్రాగన్’ అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. చిత్ర బృందం కూడా ఇదే టైటిల్‌ను ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా టైటిల్ సస్పెన్స్ వీడాలంటే సంక్రాంతి వరకు ఆగాల్సిందే. ఫిబ్రవరి లేదా మార్చిలో షూటింగ్ మొదలుకానుందని సమాచారం. ఇందులో ఎన్టీఆర్ క్యారెక్టర్ పై కొన్ని ఆసక్తికరమైన విషయాలు వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో తారక్ నెగటివ్‌రోల్‌లో కనిపిస్తాడని సమాచారం. డ్రాగన్ టైటిల్‌కి తగ్గట్టే ప్రశాంత్ నీల్ పాత్రను డిజైన్ చేశాడని టాక్. యూరోపియన్ కల్చర్‌లో చెడుకి సింబల్ డ్రాగన్. మైథాలజీలో ఓ రాక్షసుడు. డ్రాగన్‌కి అగ్గి పీల్చే గుణం వుంటుంది. అలాగే అలజడికి సింబాలిక్‌గా డ్రాగన్ ని వాడుతారు. ఇవన్నీ ఎన్టీఆర్ క్యారెక్టర్ లో ఉండేట్లు డిజైన్ చేస్తున్నారట డైరెక్టర్. టెంపర్ లో ఎలాగైతే ఎన్టీఆర్ పాత్ర ఉంటుందో..అదే తరహాలో ఈ మూవీ లో కూడా ఉండబోతున్నట్లు తెలుస్తుంది.



## చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్

సినీ నటుడు , జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి సినిమా షూటింగ్ లో జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం పవన్ హరిహర వీరమల్లు తో పాటు %ాా+% మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. హరిహర వీరమల్లు మూవీ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న భారీ పాన్-ఇండియా చిత్రం. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు, మరియు ఎ.ఎం. రత్నం నిర్మాణంలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇది పవన్ కళ్యాణ్ నటిస్తున్న తొలి పీరియాడిక్ డ్రామా, మరియు 17వ శతాబ్దం నాటి మొగల్ సామ్రాజ్యం నేపథ్యంలో రూపొందుతుండటంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సినిమా కథ పురాతన భారతదేశంలో సాగే ఆత్మవిశ్వాసంతో కూడిన యోధుడి జీవిత చుట్టూ తిరుగుతుంది. హరిహర వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ అద్భుతమైన యాక్షన్, చారిత్రక సంఘటనలతో ఆకట్టుకుంటారు. ఈ చిత్రం దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో విడుదల కానుంది. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుండగా..అర్జున్ రాంపాల్ %-% ఔరంగజేబ్ పాత్రలో, జాక్వెలిన్ ఫెర్నాండేజ్ మరో కీలక పాత్రలో నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ ‘హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’ పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.